# కాంగ్రెస్ కావాలా..? 24 గంటల కరెంట్ కావాలా..?

- ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలి
- ఆలోచించి ఓటేయాలి
- ఫ్రీ కరెంట్‌పై కుట్రలు చేస్తున్న హస్తం పార్టీకి గుణపాఠం చెప్పాలి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్


మంథనిలోని రాజగృహలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పుట్ట మధూకర్

మంథని రూరల్, నవంబర్ 13: 'తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి 24 గంటల కరెంట్ ఇస్తున్నది..కానీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటలు చాలంటున్నడు.. ప్రజలు ఆలోచించాలి..కాంగ్రెస్ కావాలో? 24 గంటల కరెంట్ కావాలో తేల్చుకోండి.' అంటూ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కొట్లాడి సాధించిన తెలంగాణను చీకటి చేసేందుకు కాంగ్రెస్ యత్నిస్తున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయాలతో సాగు పండుగులా మారి రైతుల ముఖాల్లో ఆనందం తాండవిస్తున్నదన్నారు. ఇది ఓర్వలేని కాంగ్రెస్ నేతలు కరెంట్‌పై కారుకూతలు కూస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో, మొన్న ఓ టీవీ చానల్ ఇంటర్వ్యూలో సాగుకు 3 గంటల కరెంట్ చాలని మాట్లాడడం విడ్డూరమన్నారు. నాగారం గ్రామంలోని వరి పొలం వద్దకు వెళ్లి 24 గంటల కరెంట్ తీరును పరిశీలించారు. బోరును ఆన్ చేసి మోటరు పోస్తున్న తీరును పరిశీలించడంతో పాటు సాగుకు సరిపడా నీరు, కరెంటు అందుతుందా..లేదా..? అని రైతులనే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 75 ఏండ్ల స్వతంత్ర దేశాన్ని అనేక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌కు వ్యవసాయంపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ సిద్ధించిన తర్వాతే 24 గంటల కరెంట్ వస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే ఈ ఘనత సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలతా శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కోటి అనంత రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్, కండె రమేష్, కుంట శ్రీనివాస్, బెల్లంకొండ దయాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, రమేష్, వేల్పుల గట్టయ్యలతో పాటు పలువురు ఉన్నారు.

### మధూకర్ గెలుపుతోనే యువతకు భరోసా

పుట్ట మధూకర్ గెలుపే మాలాంటి యువత భవిష్యత్తుకు భరోసా అని మహాముత్తారం మండలానికి పలువురు విద్యార్థులు అన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న మండలానికి చెందిన పలువురు విద్యార్థులు దీపావళి సందర్భంగా పుట్ట మధూకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులతో పుట్ట మధూకర్ అల్పాహారాన్ని చేస్తూ వారి చదువుల స్థితి గతులు తెలుసుకున్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరుతేవాలని అభిలషించారు. కాగా పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా తాము కూడా ముందుకు సాగుతామని విద్యార్థులు చెప్పారు.

# 15న అభ్యర్థుల తుది జాబితా విడుదల

- ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి
- పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి టౌన్ నవంబర్ 13: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల మేరకు స్క్రూటినీ పక్రియను పకడ్బందీగా నిర్వహించిన అధికారులను పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ అభినందించారు. సోమవారం పెద్దపల్లి రిటర్నింగ్ ఆఫీసులో స్క్రూటీని ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నదని చెప్పారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని ప్రకటించారు. ఇక్కడ పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్, తహసీల్దార్ రాజుకుమార్, తదితరులు పాల్గొన్నరు.



పెద్దపల్లి రిటర్నంగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల

# మంత్రి కొప్పులకు తాపీ మేస్త్రీ సంఘం మద్దతు


ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు ప్రకటిస్తున్న తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు

ధర్మారం, నవంబర్ 13: మండలంలోని కొత్తూరుకు చెందిన రాజరాజేశ్వర తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు ధర్మపురి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దుతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం గ్రామంలోని సంఘం భవనంలో అధ్యక్షుడు చొప్పదండి మల్లేశం,ఉపాధ్యక్షుడు కొలుముల గంగన్న ఆధ్వర్యంలో సమావేశమమ య్యారు. గ్రామంలో తాపీ మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకరించారనే కృతజ్ఞతతో ప్రస్తుత ఎన్నిల్లో సంఘంలోని సభ్యులంతా మద్దుతు తెలిపి కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాక్షుడు పుల్లకొల్ల మల్లయ్య, కోశాధికారి మద్దెల కొమురయ్య, సంఘం సభ్యులు లింగంపల్లి రమేష్,కల్వల మల్లేశం ,మద్దెల రాయమల్లు, చొప్పదండి లింగయ్య, కుడిదెల మల్లయ్య, కల్వాల దుర్గయ్య, నిరువట్ల నరసయ్య, నెరువట్ల సన్నీ ముల్మూరి నరేశ్, పుల్లగొల్ల లింగ య్య, కమటం నర్సయ్య, మెతుకు స్వామి, లచ్చయ్య, చొప్పదండి దుర్గయ్య, చొప్పదండి పవన్, బొల్లారపు శంకరయ్య తదితరు లు పాల్గొన్నారు.

### కొప్పుల విజయం సాధించాలని ముడుపు

ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరు తూ ధర్మారం మండలం కానంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు గుర్రం రత్నాకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయిరి కుమార్ మంచిర్యాల జిల్లా గూడెంలోని సత్యనారాయణ గుడిలో ముడుపు కట్టారు. ఈ మేరకు దీపావళి సందర్భంగా అక్కడి గుడికి వెళ్లి మంత్రి ఈశ్వర్ పేరిట అర్చన చేయించారు. ఈశ్వర్ ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ వారు గుడిలో ముడుపు కట్టారు.అనంతరం తీర్థ ప్రసాదాలు కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ సతీమణి స్నేహలత, కూతురు నందినికి అందజేశారు.

# బీఆర్ఎస్‌లోకి గంట రాములు

- మంత్రి హరీశ్‌రావు, పొలిట్ బ్యూరో మెంబర్ కేశవరావు సమక్షంలో చేరిన ఓదెల జడ్పీటీసీ, అనుచరులు
- గులాబీ కండువా కప్పి ఆహ్వానం


ఓదెల జడ్పీటీసీ గంట రాములుకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కేశవరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ రఘువీర్‌సింగ్, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్13: ఓదెల జడ్పీటీసీ గంట రాములు యాదవ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు, బీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో మెంబర్ కేశవరావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలోకి వచ్చారు. రాములుతో పాటు అనుచరులు, ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, నాయకులు సత్యనారాయణ, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు.. ఆత్మహత్యలు

- రేవంత్‌రెడ్డి రైతులను బిచ్చగాళ్లలా చూస్తున్నడు
- 3 గంటల కరెంట్ చాలంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం
- రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 13: కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు..రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమవుతాయని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..పనిచేసేవారిని ఆదరించాలని కోరారు. ఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మళ్లీ మీరు గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు ఏం చేస్తారు అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ రాదనుకున్న మెడికల్ కాలేజీ, ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు, మాతంగి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్న కాలం నుంచి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి అసాధ్యమని ఆశలు వదిలేసుకున్న ఖుర్చ్ కమ్మి భూములకు పట్టాలు సాధించానని, ప్రజలు ఏమి కోరుకుంటారో వారి ఆకాంక్షలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడమే తన మ్యానిఫెస్టో అన్నారు. తాను గెలిచాక గోదావరి నదికి కరకట్ట, టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్ది తీగల వంతెన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, మైనింగ్ పాలిటెక్నిక్, స్మాల్ స్కిల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన కాంగ్రెస్ సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కర్నాటక మంత్రి శివకుమార్ మాటలతో తెలంగాణ రైతాంగం ఆందోళన చెందుతోందన్నారు. సాగుకు 24 గంటల కరెంటు అక్కర్లేదని 3 గంటల కరెంటు సరిపోతుందని రైతులను బిచ్చగాళ్లతో పోల్చడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టజూస్తున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టడానికి రైతాంగం సిద్ధంగా ఉందన్నారు. మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేసి సాగుకు ఏటా 10వేల రైతుబంధు ఇస్తూ 24 గంటల ఉచితకరెంటు, సకాలంలో విత్తనాలు ఎరువుల సరఫా చేసి పండించిన ప్రతి గింజను కొని రైతులను రాజుగా చేసింది కేసీఆర్ పాలనలోని తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అన్నారు. సభ రోజున అమరవీరుల స్తూపానికి కనీసం నివాళులైనా అర్పించని నాటి ఉద్యమ ద్రోహులు, ఉద్యమకారుడినైన తనను వ్యక్తిగతంగా బద్నాం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఏకతాటిపైకి వచ్చి కేటీఆర్‌కు నియోజకవర్గాన్ని దత్తత ఇవ్వడానికి ఈనెల 30న కారు గుర్తుకు ఓటేసి ఉద్యమ ద్రోహులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మేయర్ బంగి అనిల్‌కుమార్, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు మురళీధర్ రావు, మాదాసు రాంమ్మూర్తి, తానిపర్తి గోపాల్ రావు, జెవి రాజు, అచ్చ వేణు, మొగిలి, తిరుపతి, పిల్లి రమేశ్, రాజేశం, బెండె నాగభూషణం, గోవర్ధన్ ఉన్నారు.